క్లుప్తంగా

ఉన్నత చదువులు అభ్యసించాలి

హుకుంపేట: విద్యార్థి దశ నుంచే బాగా చదివి భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి చేరాలని డాక్టర్ వైఎస్‌ఆర్–టీఎస్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ డాక్టర్ సురేష్‌కుమార్ చెప్పారు. మండలంలోని అల్లంపుట్టు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం పదో తరగతి విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నులు తదితర స్టేషనరీని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు బాగా రాసి ఉత్తమ ఫలితాలు సాధించి, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన వారికి రూ.10వేలు బహుమానంగా అందిస్తామన్నారు. హెచ్‌ఎం వెణుగోపాలరావు, సర్పంచ్ పెనుమ రంజిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల చట్టాలపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న చిట్టిబాబు

కొయ్యూరు: విద్యార్థి దశ నుంచే వినియోగదారుల చట్టాలపై అవగాహన పెంచుకోవాలని జిల్లా వినియోగదారుల సంఘం చైర్మన్ బి.చిట్టిబాబు సూచించారు. వినియోగదారుల హక్కులు, బాధ్యతలు అంశంపై శనివారం ఆశ్రమ పాఠశాలలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన పెంచుకోవాలని కోరారు. అవగాహన కోసం ఈ నెల 8 నుంచి 15వ తేదీ వరకు సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. డీటీ అప్పన్న, వీఆర్వో సత్యనారాయణ, జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు రాజారత్నం, నిర్వాహకులు గాంధీ, సభ్యులు రంగారావు, లక్ష్మి, జగ్గారావు, దాసు, రాధా తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు



ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం

రాజవొమ్మంగి: స్థానిక గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ పాఠశాలలో 80 సీట్లు ఖాళీ ఉన్నాయని, నాల్గవ తరగతి పూర్తి చేసిన విద్యార్థినులు దరఖాస్తు చేసుకోడానికి అర్హులని వివరించారు. విద్యార్థుల తల్లిదండ్రుల ఆధార్‌కార్డు, ఫోన్ నంబర్, కుల ధ్రువీకరణ పత్రం, విద్యార్థి పాస్‌పోర్టు సైజు రెండు ఫోటోలు, విద్యార్థి నాల్గవ తరగతి చదివిన సర్టిఫికేట్ తదితర వివరాలతో ఈ నెల 24వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలను నేరుగా పాఠశాలకు వచ్చి సంప్రదించాలని కోరారు.

ఉచిత మెగా వైద్య శిబిరం రేపు

గూడెంకొత్తవీధి: మండల కేంద్రంలో పోలీసు, వైద్యారోగ్యశాఖల ఆధ్వర్యంలో ఈనెల 10న ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్టు సీఐ వరప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కంటి వైద్య శిబిరంతో పాటు, చిన్నపిల్లలు, కీళ్లవ్యాధి వైద్య పరీక్షలు చేయనున్నట్టు పేర్కొన్నారు. శిబిరానికి హాజరయ్యే కంటి రోగులను పరీక్షించి వారికి ఉచితంగా మందులు ఇస్తారన్నారు. కంటి శస్త్రచికిత్సలు అవసరమైన వారిని గుర్తించి వారికి పూర్తి ఉచితంగా విశాఖ తీసుకువెళ్లి శస్త్రచికిత్సలు చేయించి తీసుకువస్తామన్నారు. రోగులకు ఉచిత భోజన, వసతి, రవాణా సదుపాయాలను కల్పిస్తామని సీఐ వరప్రసాద్ చెప్పారు. శిబిరంలో చిన్నపిల్లల వ్యాధి నిపుణులు, కీళ్ల వ్యాధి నిపుణులు వస్తున్నారని, సంబంధించిన వ్యాధులు, ఇబ్బందులున్న వారు శిబిరానికి వచ్చి సేవలను పొందాలని ఆయన కోరారు.

పీసా మండల నూతన కార్యవర్గం ఎన్నిక



పీసా మండల నూతన కార్యవర్గం సభ్యులు

జి.మాడుగుల: పీసా కమిటీ మండల నూతన కార్యవర్గ ఎన్నిక శనివారం జరిగింది. మండల కమిటీ అధ్యక్షుడిగా లకే రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా కిల్లో శ్రీను, కార్యదర్శిగా బోనంగి సూరిపడాల్, కోశాధికారిగా కొలపరి లక్ష్మణరావు ఎన్నికయ్యారు. మండలంలో 17 పంచాయతీల చెందిన పీసీ కమిటీ ఉపాధ్యక్షులు, కార్యదర్శుల ఏకాభిప్రాయ పద్ధతిలో ఎన్నిక నిర్వహించారు. రామకృష్ణ మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. మార్కెట్లలో దళారీ వ్యవస్థ మోసాలపై విస్తృతంగా అవగాహన కల్పిస్తామన్నారు.



డుంబ్రిగుడలో మాట్లాడుతున్న ఎంపీడీవో ప్రేమ్‌సాగర్



పాడేరులో మహిళలను సన్మానిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



జి.మాడుగులలో ర్యాలీలో పాల్గొన్న ఎస్‌ఐ షణ్ముఖరావు, విద్యార్థినిలు



ఆర్వీనగర్‌లో పాల్గొన్న కరస్పాండెంట్ భాగ్యమేరి, ఉపాధ్యాయులు



కొయ్యూరులో ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

మహిళాభివృద్ధితోనే సుస్థిర సమాజం



ముంచంగిపుట్టులో ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు,మహిళలు,విద్యార్థులు



చింతూరులో ఉపాధ్యాయులకు బహుమతులు అందజేస్తున్న తహసీల్దార్ చిరంజీవి



చింతపల్లిలో ఎంపీపీ అనూషదేవిని సన్మానిస్తున్న జెడ్పీటీసీ బాలయ్యపడాల్,ఎంపీడీఓ శ్రీనివాసరావు



రంపచోడవరంలో బ్యాంక్ లింకేజీ చెక్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే , సబ్‌కలెక్టర్ తదితరులు

డుంబ్రిగుడ: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని అల్లూరి జిల్లాలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో భాగంగా భారీ ర్యాలీలు చేపట్టారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. మహిళలకు ఆటల తదితర పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. ఉత్తమ సేవలందించిన మహిళలను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రముఖులు మాట్లాడారు. మహిళల అభివృద్ధితోనే సుస్థిర సమాజం సాధ్యమన్నారు. సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమన్నారు. పురుషులకు దీటుగా అన్ని రంగాల్లో మహిళలు రాణించాలన్నారు. మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఉన్నత విద్య అభ్యసించి, ఉన్నతులుగా ఎదగాలన్నారు. మహిళలపై లైంగిక దాడులను అరికట్టాలని, ప్రభుత్వాలు మహిళా చట్టాలను పకడ్బందీగా అమలుచేయాలన్నారు. మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. డుంబ్రిగుడులో జరిగిన వేడుకలో ఎంపీడీవో ప్రేమ్‌సాగర్, ఎంపీపీ బాకా ఈశ్వరి, జెడ్పీటీసీ జానకమ్మ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు శీరిష, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి(అరకులోయటౌన్): సమత కోఆర్డినేటర్ కె. సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. బొర్రా గుహలు వద్ద మహిళా పర్యాటకులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పాఠశాలలో మహిళ సాధికారిత సాధన సమానత్వం అనే అంశంపై బాలికలకు అవగాహన కల్పించారు. హెచ్‌ఎంలు స్వరూపరాణి, టి.పద్మావతి, సమత కో–ఆర్డినేటర్ సతీష్‌కుమార్, సైమన్, సమత, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: మండలంలో జరిగిన వేడుకలో ఎంపీపీ సీతమ్మ , ఎంపీడీవో సూర్యనారాయణమూర్తి,ఎస్‌ఐ సూర్యనారాయణ,ఏఎస్‌ఐ తిరుపతిరావు, ఆర్‌ఐ రవికుమార్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

పాడేరు రూరల్: మండలంలోని జరిగిన వేడుకలో జిల్లా పంచాయితీ అధికారి లవరాజు, ఎంపిడీవో డేవిడ్, డివిజనల్ పంచాయతీ అధికారి కుమార్, పంచాయితీ విస్తరణ అధికారి రమేష్, సెక్రెటరీ అనుష, తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండలంలో జరిగిన వేడుకలో ఎస్‌ఐ షణ్ముఖరావు తదితరులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: మండలంలో జరిగిన వేడుకలో ఎంపీపీ బోయినకుమారి, ఐసీడీఎస్ సీడీపీవో లక్ష్మీదేవి, కరస్పాండెంట్ భాగ్యమేరీ తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: మండలంలో జరిగిన వేడుకలో సీఐ వెంకటరమణ, ఎస్‌ఐ కిషోర్ వర్మ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి: మండలంలో జరిగిన వేడుకలో ఎంపీపీ కోరాబు అనూషదేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య పడాల్, ఎంపిడీవో శ్రీనివాసరావు, ఏపీవో శ్రీనివాసరావు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు దురియా పుష్పలత, వైస్ ఎంపీపీ శారద, ఎంపిటీసి దారలక్ష్మి, కో–ఆప్టెన్ సభ్యుడు నాజర్‌వల్లి, మాజీ వైస్ ఎంపీపీ బూసరి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

అడ్డతీగల: మండలంలో జరిగిన వేడుకలో ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం డాక్టర్ శాంతిమతిని ఘనంగా సన్మానించారు. వైద్యాధికారి ప్రసన్న, ఆస్పత్రి సూపరింటెండెంట్ పి.సతీష్, సీహెచ్‌సీ డాక్టర్ ప్రసన్న, సిఐ నరసింహమూర్తి, ఎస్‌ఐ వినోద్, యూటీఎఫ్ ప్రతినిధులు రమణమ్మ, ప్రభ, తేజోరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చింతూరు: మండలంలో జరిగిన వేడుకలో తహసీల్దార్ చిరంజీవి, సీడీపీవో విజయగౌరి, ప్రిన్సిపాల్ రత్నమాణిక్యం, అధ్యాపకులు శేఖర్, వెంకట్రావు, పద్మ, శకుంతల, అప్పనమ్మ, హారతి తదితరులు పాల్గొన్నారు.

గంగవరం: మండలంలో జరిగిన వేడుకలో రుక్మిణి దేవి, వైస్ ఎంపీపీ గంగాదేవి, పీహెచ్‌సీ వైద్యాధికారి భావన, డాక్టర్ పవన్‌కుమార్ పాల్గొన్నారు.

ఎటపాక: మండలంలో జరిగిన వేడుకలో జెడ్పీటీసీ ఉబ్బా సుస్మిత, ఎంపీపీ కాక కామేశ్వరి, తహసీల్దార్ కారం సుబ్బారావు, ఎంఈఓలు లక్ష్మీనారాయణ, సరియం రాజులు తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండలంలో జరిగిన వేడుకలో సావిత్రిభాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళలర్పించారు. సీఐ సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.

వై.రామవరం: మండలంలో జరిగిన వేడుకలో సీఆర్‌పీఎఫ్ డి42 బెటాలియన్ డీఎస్పీ రాధ, బెటాలియన్ సీఐలు మతేవ్, అనీబుచలమ్. శంకర్‌లింగమ్, తదితరులు పాల్గొన్నారు.

కూనవరం: మండలంలో జరిగిన వేడుకలో ఎస్‌ఐ లతశ్రీ , లక్ష్మి, యేసుమణి, ధనలక్ష్మి, అన్నపూర్ణ, స్వరాజ్యం నీలవేణి, రమ్య, కుమారి, ప్రమీల, నాగదుర్గా తదితరులు పాల్గొన్నారు.

వి.ఆర్.పురం: మండలంలోని జరిగిన వేడుకలో ఎంపీపీ కారం లక్ష్మి వివిధ సంఘాల నాయకులు విజయ, రాజేశ్వరి, రంగమ్మ , నాగేశ్వరరావు, జగదీష్, వరలక్ష్మి సాయి చైతన్య, సౌజన్య, గౌరి, దూలమ్మ, రవి పూజిత తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం: మండల కేంద్రంలోని వైటీసీలో జరిగిన వేడుకలో రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి, ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం తదితరులు పాల్గొన్నారు. వెలుగు ద్వారా మంజూరైన శ్రీనిధి రుణాలు 1115 సంఘాలకు, 3888 మంది సభ్యులకు రూ. 22.91 కోట్లు బ్యాంకు లింకేజ్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బందం శ్రీదేవి, సర్పంచ్ మంగా బొజ్జయ్య, వైస్‌ఎంపీపీ కొమ్మిశెట్టి బాలకృష్ణ పాల్గొన్నారు. దేవీపట్నం మండలంలోని జరిగిన వేడుకలో సర్పంచ్ రాజామణి, మాజీ ఎంపీపీ పోశమమ్మ తదితరులు పాల్గొన్నారు.



అడ్డతీగలలో ఆస్పత్రిలో కేక్ కట్‌చేస్తున్న వైద్యులు, సిబ్బంది



ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం డాక్టర్ శాంతిమతిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బంది



అడ్డతీగలలో మానవహారం నిర్వహిస్తున్న సీఐ నరసింహమూర్తి



వై.రామవరంలో బహుమతులిస్తున్న వైస్‌ఎంపీపీ గంగాదేవి , డాక్టర్లు భావన, పవన్‌కుమార్



ఎటపాక వేడుకలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ సుస్మిత



రాజవొమ్మంగి పాల్గొన్న ఉపాధ్యాయులు



డుంబ్రిగుడ వేడుకలో కేక్ కట్ చేసి పంచిపెడుతున్న దృశ్యం



రేఖపల్లిలో మాట్లాడుతున్న ఉపాధ్యాయ సంఘం మహిళ సహాధ్యక్షురాలు విజయ



కూనవరంలో మహిళా ప్రతినిధులతో ఎస్‌ఐ లతశ్రీ



వై.రామవరంలోని వేడుకలో సీఆర్‌పీఎఫ్ అధికారులు, గిరిజన మహిళలు

సూపర్‌సిక్స్ అమలులో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కమిటీ సభ్యుడు వెంకట్

చింతూరు: పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 26న స్థానిక ఐటీడీఏ ఎదుట మహాధర్నాను నిర్వహిస్తున్నట్టు సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లపు వెంకట్ తెలిపారు. చింతూరులో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పడమే తప్ప ఆచరణ మాత్రం లేదని విమర్శించారు. లిడార్ సర్వే ద్వారా ప్రాధాన్యతా క్రమంలో చేర్చిన గ్రామాలకు సంబంధించి నేటి వరకు పరిహారం ఇవ్వలేదని, పునరావాసం కల్పించలేదని ఆయన తెలిపారు. నిర్వాసితుల జాబితాల్లో చాలామంది పేర్లు గల్లంతవడంతో ఆందోళన చెందుతున్నారని, వర్షాకాలం వస్తే ఆయా గ్రామాల ప్రజలు వరదలతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. సూపర్ సిక్స్ అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. ఏజెన్సీలో తునికాకు ప్రూనింగ్ పనులు వెంటనే ప్రారంభించాలని, అర్హులందరికీ పింఛన్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.నాయకులు సురేష్, శ్రీనివాసరావు, సుబ్బమ్మ, రాజయ్య, లక్ష్మణ్, చిన్నయ్య, కన్నయ్య, రాంబాబు పాల్గొన్నారు.

బయోచార్ తయారీపై గిరిజన రైతులకు అవగాహన



బయోచార్ తయారీని వివరిస్తున్న స్వచ్ఛంద సంస్థ సభ్యులు

అడ్డతీగల: కలుపు మొక్కలతో బయోచార్ తయారీ విధానంపై ఆదివాసీ యువతకు స్వచ్ఛంద సంస్థ లయ శిక్షణ ఇస్తుంది. సంస్థ అనుబంధమైన వనంతరం కార్యాలయం వద్ద శిక్షణ ప్రారంభించారు. ఆదివాసీ ప్రాంతాల్లో విరివిగా లభ్యమయ్యే కలుపు మొక్కలైన పులికంప (లాంటిన కెమెర), గాలిగోపురం(గోలిన్సోనా), వయ్యారిభామ(పార్తీనియం) వంటి మొక్కలు ఆదివాసీ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని లయ సంస్థ ఏరియా కో–ఆర్డినేటర్ జి.బుల్లియ్య చెప్పారు. ఏటా సాగు పనులకు ముందుగా భూమిలో కలుపు మొక్కలు తొలగించడానికి ఆదివాసీ రైతులు వేలాది రూపాయిలు వెచ్చిస్తున్నారన్నారు. ఖాళీ ప్రదేశాల్లో కలుపు మొక్కలు పెరిగిపోవడం వల్ల పశుగ్రాసం కూడా దొరకడం లేదన్నారు. సహజసిద్ధమైన జీవవైవిధ్యం పెరగకుండా కలుపు మొక్కలు కారణమవుతున్నాయన్నారు. ఇలాంటి కలుపు మొక్కలను ఉపయోగించి బయోచార్ తయారు చేసి భూముల్లో వాడితే నేల సారవంతంగా తయారై పంట దిగుబడి పెరుగుతుందన్నారు. బయోచార్‌ని ఉపయోగించి తక్కువ ఖర్చుతో సబ్బులు, ఎయిర్ ఫ్రెషనర్, బ్రికెట్స్ వంటివి తయారు చేయవచ్చన్నారు. ఈ విధంగా కలుపు మొక్కలను పూర్తిగా నివారించవచ్చన్నారు. అడ్డతీగల, వై.రామవరం మండలాలకు చెందిన 60 మంది ఆదివాసీ యువతీ, యువకులకు ఈ శిక్షణలో పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 112 కేసులు పరిష్కారం



మాట్లాడుతున్న న్యాయమూర్తి బాబు

అడ్డతీగల: జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా శనివారం 112 కేసులు పరిష్కరించినట్లు జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ కోర్టు న్యాయమూర్తి పి.బాబు తెలిపారు. అడ్డతీగల జెఎఫ్‌సీఎం కోర్టు పరిధిలోని 33 కేసులు పరిష్కరించామన్నారు. ఆయా కేసుల నుంచి కాంపౌండింగ్ ఫీజుగా రూ.1,24,650 వచ్చిందన్నారు. ఎక్సైజ్ కేసులతో పాటు ఎంసి, డివిసి, సిసి కేసులు ఉన్నట్టు తెలిపారు.

రంపచోడవరం కోర్టు పరిధిలో 79 కేసులు పరిష్కరించామన్నారు. ఆ కేసుల నుంచి కాంపౌండింగ్ ఫీజుగా రూ.3,56,840 వచ్చిందన్నారు. 72 ఎక్సైజ్ కేసులతో పాటు ఒకటి బీఎస్‌ఎన్‌ఎల్ బిల్లు వివాదం, మిగిలిన ఆరు ఐపిసి, సిసి కేసులు ఉన్నాయన్నారు. ఆయా పోలీస్‌స్టేషన్ల సిబ్బంది న్యాయవాదులు పాల్గొన్నారు.

సారాతో జీవితాలు నాశనం



అసరాడలో నాటుసారాపై అవగాహన కల్పిస్తున్న కళాజాత బృందం

చింతపల్లి: మండలంలోని లంబసింగి పంచాయతీ పరిధిలోని అసరాడ గ్రామంలో చింతపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ జె.కూర్మారావు శనివారం పర్యటించారు. గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సారా వల్ల కలిగే అనర్థాలపై కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ కూర్మారావు మాట్లాడుతూ సారా తయారీ, అమ్మకాలు చట్టరీత్యా నేరమన్నారు. సారా, గంజాయికి ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలన్నారు. జీవితాలు నాశనమవుతాయని మద్యం, మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. సారా, గంజాయి వల్ల కలిగే అనర్థాలను కళాజాత కళాకారులు నాటిక రూపంలో వివరించారు. లంబసింగి సర్పంచ్ కొర్రా శాంతికుమారి, ఎంపిటీసి రావుల నాగమణి, మాజీసర్పంచ్ రఘునాథ్, నాయకులు నూకరాజు, నాగరాజు తదతరులు పాల్గొన్నారు.

11న మండల సమావేశం

కొయ్యూరు: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 11న నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో ప్రసాద్ శనివారం తెలిపారు.శరభన్నపాలెం ఎంపీటీసీ సోమాగాంధీ మృతి వలన శుక్రవారం జరగాల్సిన సమావేశాన్ని మంగళవారానికి వాయిదా వేశామన్నారు. ప్రజాప్రతినిధులకు సమాచారం పంపించామన్నారు. సంబంధిత అధికారులు పూర్తిసమాచారంతో హాజరు కావాలన్నారు.

అందుబాటులో రిజిస్ట్రేషన్ సేవలు

రంపచోడవరం: ఏజెన్సీలో గిరిజనుల కోసం వివిధ రకాలైన రిజిస్ట్రేన్లు నిర్వహించేందుకు రంపచోడవరంలో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం ఏర్పాటు చేసినట్టు ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి అన్నారు.రంపచోడవరం పీఎంఆర్‌సీలో శనివారం పీవో కట్టా సింహాచలం, సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా పీవో, సబ్‌కలెక్టర్‌లు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు వివిధ రకాలైన రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్ట్రార్ డి.ఉపేంద్ర, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం అరాచకాలను ఎండగట్టాలి



మాట్లాడుతున్న మండల పార్టీ అధ్యక్షుడు పరశురాం, చిత్రంలో ఎంపీపీ ఈశ్వరి, జెడ్పీటీసీలు తదితరులు

డుంబ్రిగుడ: అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ఆదేశాల మేరకు మండల కేంద్రంలో శనివారం వైఎస్సార్‌సీపీ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు పరశురాం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న ఆరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టాలన్నారు. పార్టీని మరింత బలోపేతం చేసేందుకు పంచాయతీల వారీగా కేడర్ సమాయత్తం కావాలన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే మత్స్యలింగం ఆధ్వర్యంలో మండల నూతన కమిటీలు ఏర్పాటు కానున్నట్టు చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా అందరూ సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాకా ఈశ్వరి, జెడ్పీటీసీ సభ్యురాలు చటారి జానకమ్మ, వైస్ ఎంపీపీ శెట్టి ఆనంద్, మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు కె.హరి, సర్పంచ్‌లు శారద, వెంకటరావు, సుబ్బారావు, జిల్లా మేధావుల ఫోరం అధ్యక్షుడు రాజారమేష్, ఎంపీటీసీ సభ్యుడు రామరావు, విజయ, వరహాలమ్మ, రాజేశ్వరి, మండల మహిళ అధ్యక్షురాలు బంగురు శాంతి, ప్రధాన కార్యదర్శి నరసింగరావు, నాయకులు గణపతి, మోహన్, ధర్మనాయుడు, బబిత, తుమ్‌నాథ్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి కల్యాణం రేపు

అనకాపల్లి: దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో స్థానిక దేమునిగుమ్మం స్వయంభూ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఈ నెల 10న స్వామివారి కల్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో టి.రాజసులోచన, చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. శనివారం ఇక్కడ ఆలయంలో కల్యాణోత్సవ కరపత్రాలను విడుదల చేశారు. ఈ నెల 9న రాత్రి 7 గంటలకు స్వామివారి సంకల్పం, 10న స్వామివారి ఊరేగింపుతోపాటు కల్యాణం నిర్వహిస్తామన్నారు. 13న గరుడ వాహన సేవ, 14న డోలోత్సవం, 15న మధ్యాహ్నం భారీ అన్నసమారాధన కార్యక్రమం, తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆలయ ప్రధాన అర్చకులు గిరిబాబు, ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

పెందుర్తి: పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని వేపగుంట సింహపురి కాలనీ వద్ద మామిడితోటలో గుట్టు చప్పుడు కాకుండా జరుగుతున్న పేకాట శిబిరంపై పోలీసులు శనివారం దాడి చేశారు. ఆరుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి, వారి నుంచి రూ.10,500 నగదు స్వాధీనం చేసుకున్నారు. సీఐ కె.వి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు చేస్తున్నారు.